

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
8 పేజీలు | శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com



దివాకరన్న భయపడకు నువ్వే గెలుస్తావ్..!

- మంచిర్యాల రోడ్ షోలో మంత్రి కేటీఆర్
- గులాబీ జెండాలతో నిండిపోయిన జిల్లా కేంద్రం

8లో...



పని చేసే వారికి పట్టం కట్టండి.. అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- నిర్మల్ రూరల్, కౌట్ల(కె), ముజ్గి, తాంసి, చిట్యాలలో ఎన్నికల ప్రచారం

2లో...

స్వతంత్రుల బరి..ఎవరిపైనో గురి..?

- ఉమ్మడి జిల్లాలో 62మంది ఎన్నికల బరిలో
- కొన్ని నియోజకవర్గాల్లో పోటీలో ప్రభావిత వ్యక్తులు
- వివిధ పార్టీల గుర్తులతోనూ పలువురు రంగంలో
- ఓట్ల చీలికపై ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో గుబులు

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో పాటు అనేక మంది స్వతంత్ర అభ్యర్థులు సైతం బరిలో దిగడం ఆసక్తికరంగా మారింది. ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరి నుంచి 9మంది వరకు ఉంటడం చర్చనీయాంశంగా మారింది. వీరితో పాటు ప్రధానపార్టీలు మినహాయించి.. రాష్ట్ర, జాతీయస్థాయిలో రిజిస్ట్రేషన్ కాబడిన పార్టీల తరపున పోటీ చేస్తున్న వారు సైతం పదుల సంఖ్యలో ఎన్నికల బరిలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. వీరు ఎవరికి ఓట్లకు ఎసరు పెడుతారోనని ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లాలో పది నియోజకవర్గాల పరిధిలో 148మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలువగా ఇందులో 62మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. మిగిలిన వారు ప్రధాన పార్టీతో పాటు రిజిస్ట్రేషన్ కలిగిన పార్టీల తరపున బరిలో నిలుస్తుండటం ఆసక్తికరంగా మారుతోంది. వీరు ఎవరి ఓట్లకు గండికొడుతారు..ఎవరి ఓటమికి కారణమవుతారోనని సర్వత్రా ఉత్కంఠకు దారితీస్తోంది. ఉపసంహరణ నాటికి అనేక మంది బరి నుంచి తప్పుకుంటారని భావించినా..కొందరు మాత్రమే విత్‌డ్రా చేసుకున్నారు.అనేకులు బరిలో ఉండటంతో అసెంబ్లీ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారనున్నాయి.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల సమరం జోరందుకుంటుంది. మరో 12 రోజుల్లో పోలింగ్ జరగనుండటంతో ప్రధాన పార్టీల మధ్య పోటీ నువ్వా-నేనా అనే రీతిలో జరుగుతోంది. ఇప్పటికే పల్లెలు, గల్లీల్లో ప్రచారం హోరెత్తుతోంది. ఒకరివెంట మరొకరు ఇంటికి వస్తూ తమకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కడ చూసినా..ఏ ఊరిలో చూసినా ఆయా పార్టీల సందడి కనిపిస్తోంది. మరోపక్క ప్రధాన పార్టీల్లో ఎవరు గెలుస్తారోననే ఇప్పటికే చర్చలు ప్రారంభమయ్యాయి. గతంలో ద్విముఖ పోటీ మాత్రమే ఉండగా తాజా ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఒకటి, రెండు మినహాయించి మిగితా వాటిలో త్రిముఖ పోరు నెలకొనడం ఆసక్తికరంగా మారింది. కొన్నిచోట్ల బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొనగా.. మరికొన్నిచోట్ల బీజేపీ సైతం ప్రభావం చూపగలిగే పరిస్థితిలో ఉండటం చర్చనీయాంశంగా మారుతోంది. బీఎస్పీ సైతం ఒకటి, రెండు చోట్ల గట్టి పోటీ ఇవ్వడంతో పాటు ఓట్లను రాబడుతుందని..ఇదే మాదిరి డీఎస్పీ సైతం భారీ సంఖ్యలోనే ఓట్లను రాబడుతుందనే చర్చ జరుగుతోంది. ఈ పార్టీలతో పాటు సోషలిస్టు పార్టీ, తెలంగాణ రాజ్యసమితి, బహుజన ముక్తి పార్టీ, ప్రజారాజ్యసమితి, ఆల్ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్, రిపబ్లిక్‌పార్టీ ఆఫ్ ఇండియా, గోండ్వాన గణతంత్ర పార్టీ, న్యూ ఇండియా తదితర పార్టీల తరపున ఏకంగా 86మంది బరిలో ఉన్నారు. దీంతో స్వతంత్రులతో పాటు ఆయా పార్టీల తరపున పోటీ చేస్తున్న వారు ఎవరికి ఎసరు తెస్తారోనని ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో భయం నెలకొంది.



ఆదిలాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి సంజీవ్‌రెడ్డి

ఓట్లు చీలుతాయని ఆందోళన..!

ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థులు అధిక మంది పోటీలో ఉండటంతో ప్రధాన పార్టీల్లో ఆందోళన కనిపిస్తోంది. వీరికి ఎన్నికల సంఘం గుర్తులను సైతం కేటాయించింది. కానీ ఈ గుర్తులను కొన్ని ప్రధాన పార్టీల గుర్తులకు దగ్గరి పోలికలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇది

మిగతా..2లో...

ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటాం..!

- రూ.600కోట్లతో కడెం ప్రాజెక్టుకు 12గేట్ల వరకు పెంచుతాం
- ఖర్చుకు వెనకాడకుండా కుప్టి ప్రాజెక్టును పూర్తిచేస్తాం
- కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు సడలిస్తాం
- జాన్సన్ నాయక్‌కు ఓటువేస్తే..కేసీఆర్‌కు వేసినట్లే
- ఖానాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-జన్నారం

రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రాగానే ఖానాపూర్ నియోజకవర్గాన్ని స్వయంగా తాను దత్తత తీసుకుంటాను..ఇక్కడ సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. కడెం ప్రాజెక్టుకు కొత్తగా 12 గేట్లు ఏర్పాటు చేసి విస్తరిస్తామని హామీనిచ్చారు. ఎంత ఖర్చయినా..వెనకాడకుండా కుప్టి ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. శుక్రవారం బీఆర్ఎస్ ఖానాపూర్ ప్రజా ఆశీర్వాద సభను జన్నార మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పల్లెల నుంచి జనం తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో కవ్వాల్ టైగర్‌జోన్ ప్రారంభించిన నాటి నుంచి ఇక్కడ వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అశాస్త్రీయ పద్ధతి అనుసరించడంతో ఈ సమస్యలు ఎదురవుతున్నాయని..తాము మూడోసారి అధికారంలోకి రాగానే ఆంక్షలు ఎత్తివేస్తామని భరోసా ఇచ్చారు. రూ.794 కోట్లతో కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి 2018లో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందని కరోనా కారణంగా పనులు ప్రారంభించలేకపోయామని త్వరలోనే ప్రారంభిస్తామని హామీనిచ్చారు. జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి ప్రత్యేక

మిగతా..2లో...





మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- రూ.15 లంచం తీసుకుంటూ దొరికిన ఉద్యోగులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి లంచం తీసుకుంటున్న ఇద్దరు ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని ఇటిక్యాలలో ఆకుల శ్రీనివాస్ అనే వ్యక్తి నిర్మించుకున్న రేకుల షెడ్డుకు మే నెలలో ఇంటి నెంబర్ కోసం కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. నెంబర్ కేటాయించేందుకు మున్సిపల్ మేనేజర్ శ్రీహరి, కాంట్రాక్టు బిల్ కలెక్టర్ మహేందర్ లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సిలికాన్ టెస్టు నిర్వహించారు. ఉద్యోగులను అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్టు ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.



బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌కు భారీ మెజార్టీ



నవతెలంగాణ-జైపూర్

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కు మండలంలో భారీ మెజార్టీ వస్తుందని ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మణ్, జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచులు మేడి రవి, రాజ్‌కుమార్‌తో కలిసి నాలుగు రోజులుగా గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటింట ప్రచారం చేపట్టిన నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ గెలువడంతో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని అభిప్రాయపడ్డారు. శుక్రవారం సుమారుగా 200 మందితో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించిట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఎన్నికల సందర్భంగా తీసుకొచ్చిన కొత్త పథకాలు గ్రామీణులను ఆకర్శిస్తున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల గ్రామీణులు సానుకూలంగా స్పందిస్తున్నారని, మరోమారు కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు రోజుల నుండి గ్రామ పంచాయతిలో చేస్తున్న ఎన్నికల ప్రచారంలో యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

రామన్న గెలుపే లక్ష్యంగా గడపగడపకు ఓయూ జేఏసీ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు ఓయూ జేఏసి పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్టు ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా.ఎల్బల దత్తాత్రేయ తెలిపారు. శుక్రవారం ఎలక్ట్రానిక్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగు రామన్న గెలుపు కొరకు గడపగడపకు ఓయూ జేఏసి ప్రచారం చేస్తుందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్ష అని, రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉందని, పుట్టిన పిల్లాడి నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి ఎజెండాగా ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి నాయకులు శ్రీనివాసచారి, పాండు జాదవ్, మల్లెల స్వామి, వంశీకృష్ణ, సత్యపాల్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రియాంక గాంధీ, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్కన ఏర్పాటు చేసే సభకు సంబంధించి ఏర్పాట్లను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, ఆసిఫాబాద్ అభ్యర్థి శ్యాం నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు కూడా ఒక గూటి పక్షులే అన్నారు. పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సభకు సీనియర్ నాయకుడు బట్టి విక్రమార్క కూడా రానున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కలీం, జిల్లా మహిళా నాయకురాలు రాథోడ్ రాజేంద్రకుమారి, మంగ, కళావతి, ఎన్ఎస్‌చయుఐ జిల్లా అధ్యక్షులు ఎండి ఆసిఫ్ అలీ, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు మసాదే చరణ్, ఎండి ఇస్మాయిల్, ఆర్బాస్, సక్లెన్, గులాం జావేద్, వైరగాడే శంకర్ పాల్గొన్నారు.

స్వతంత్రుల బరి..ఎవరిపైనో గురి..?

(మొదటి పేజీ తరువాయి)

వరకే ఒకటి, రెండు పార్టీలు ఆయా గుర్తులను ఎవరికి కేటాయించకూడదని ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది. మరోపక్క ప్రస్తుతం బరిలో ఉన్న స్వతంత్రుల్లో కొందరు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం.. ఆయా సామాజికవర్గాల్లో బలమైన వారిగా గుర్తింపు పొందడం కారణంగా వీరి ఓట్లను రాబడుతారనే ప్రచారం జరుగుతోంది. ఆదిలాబాద్ వంటి చోట్ల కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో సీనియర్ నాయకుడు అల్లూరి సంజీవ్‌రెడ్డి బరిలో ఉండటం..ఆయనకు ఇతర సీనియర్లు మద్ధతు ఇవ్వడంతో నియోజకవర్గంలో గణనీయంగా ఓట్లను రాబడుతారనే ప్రచారం జరుగుతోంది. ఇలా మిగితా నియోజకవర్గాల్లోనూ కొందరు అభ్యర్థులు వేల సంఖ్యలోనే ఓట్లను కొల్లగొడుతారని తెలుస్తోంది. ముఖ్యంగా కొందరు ప్రధానపార్టీల టికెట్లు ఆశించినా దక్కకపోవడంతో వివిధ రిజిస్ట్రేషన్ కలిగిన పార్టీల నుంచి టికెట్లు తెచ్చుకొని వాటి గుర్తులపై పోటీ చేస్తున్నారు. స్వతంత్రులతో పాటు వీరు సైతం ఓట్లను చీల్చే అవకాశం ఉందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఒకటి, రెండు చోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థులు వెయ్యి ఓట్లలోపు..మరో నియోజకవర్గంలో 5వేల ఓట్లలోపు ఓట్ల తేడాతో ఓడిపోయిన సందర్భాలున్నాయి. రాష్ట్రంలోనూ చాలా చోట్ల స్వల్ప తేడాతో ఓడిపోయిన వారు ఉన్నారు. ఈ ఘటనల ఆధారంగా ప్రస్తుతం ప్రధాన పార్టీల అభ్యర్థులపై కూడా ఓట్ల చీలిక ప్రభావం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పని చేసే వారికి పట్టం కట్టండి..అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

● ఎన్నికల ప్రచారంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

పని చేసే వారికి పట్ట కట్టండని, నిర్మల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశమిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించామని, ప్రతి కుటుంబం ఏదో రూపంలో ప్రభుత్వ సాయం పొందుతోందని తెలిపారు. శుక్రవారం నిర్మల్ రూరల్ మండలం కౌట్ల(కె), ముజ్గి, తాంసి, చిట్యాల గ్రామాల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాన జంక్షన్లలో రోడ్ షోలు నిర్వహిస్తూ కాలనీల్లో గడప గడపకు వెళ్తూ జరిగిన అభివృద్ధి, సంక్షేమం, బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మంత్రికి అడుగడుగునా అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం పలు సభల్లో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్ల ఉండేనని, తెలంగాణ రాకపోతే మన బతుకులు ఆగమైపోతుండేనని అన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాలన ఎట్ల ఉందో, తెలంగాణలో ఎట్ల ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఒక్క పైసా అయిన ఖర్చు చేసిందా? అని ప్రజలు ఆలోచించాలని ప్రశ్నించారు. బీజేపీ అభివృద్ధిని గాలికి వదిలేసి కులం, మతం ఆధారంగా ఓట్లు దండుకునే పయత్నాలు చేస్తుందని విమర్శించారు. స్వరాష్ట్రంలో ఊరు వాడలా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. వాగులపై వంతెనలు నిర్మించడంతో ప్రజలకు దూరభారం తగ్గిందన్నారు. ఇట్లా ఎన్నో సౌకర్యాలు కల్పించుకున్నామని వివరించారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే, సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

జైపూర్ : కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి గెలుపు లక్ష్యంగా భవిష్యత్తు నిర్ణయాల కోసం ఆ పార్టీ ముఖ్యనాయకులు శుక్రవారం ముదిగుంట సమీపంలో గల మామిడి తోటలో సమావేశమయ్యారు. కానుకూరు, మిట్టపల్లి, ముదిగుంట గ్రామ పంచాయతీల పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, అబ్జర్వర్ సంతోష్‌రెడ్డి సమావేశమై పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని పేర్కొన్నారు. గ్రామీణులు కాంగ్రెస్ పట్ల ఆకర్శితులై ఉన్నందున అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిగా ప్రచారం చేయాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో మెరిసిన క్రీడా పాఠశాల విద్యార్థులు

ఆసిఫాబాద్:మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఈ నెల 15 నుండి 17వరకు జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించేలా చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జట్టులో జిల్లా విద్యార్థుల పాత్ర ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గెలుపొందిన విద్యార్థులతో పాటు కోచ్ తిరుమల్‌ను ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పేయి, డిటిడిఓ రమాదేవి, జిల్లా గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి అభినందిస్తూ ప్రకటన విడుదల చేశారు. గిరిజన విద్యార్థులకు అవసరమైన సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి కోసం ప్రయత్నం చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.కృష్ణారావు, ఏసీఎంవో ఉద్ధవ్, ఏటిడిఓ క్షేత్రయ్య, జీసీడీవో శకుంతల, యస్‌జిఎఫ్. సెక్రటరీ పి.సాంబశివరావు, పెటా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్, కృష్ణమూర్తి, పీడీ మధుసూదన్, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, వార్డెన్ విజయశాంతి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిలను అభినందించారు.

ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటాం..!

(మొదటి పేజీ తరువాయి)

నిధులు కేటాయిస్తామన్నారు. మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయిస్తామన్నారు. రూ.600 కోట్లతో కడెం ప్రాజెక్టుకు నూతనంగా 12 గేట్లు ఏర్పాటు చేయించి ప్రాజెక్టు విస్తరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. సదర్‌మాట్ ప్రాజెక్టును పూర్తిచేసింది సీఎం కేసీఆరేనని గుర్తుచేశారు. రోటి కూడా తపాలాపూర్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణం చేయడంతో పాటు ఇందన్‌పల్లి వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి సైతం చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బోగస్ సర్వేలు..బోగస్ మాటలు నమ్మకూడదని.. తాము తప్పా అధికారంలోకి మరెవరూ రారని కుండబద్దలు కొట్టారు. ముఖ్యంగా అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేసి సంపూర్ణ హక్కులు కల్పిస్తామని హామీనిచ్చారు. మతపిచ్చి మంటలు రేపుతూ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీకి గట్టి బుద్ధి చెప్పాలని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే..ధన్‌ధన్ రూ.15లక్షలు వేస్తామని చెప్పిన మోదీ.. ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వారు రూ.15లక్షలు వేస్తే బీజేపీకి ఓటు వేయండి..ఇవ్వకపోతే బీఆర్ఎస్‌కు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గతంలో 29 లక్షల ఆసరా పెన్షన్లు ఉంటే వాటిని 46 లక్షలకు చేశామని, రూ.200 నుంచి రూ.2వేలకు పెంచామని..రైతుబంధు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలు అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని తెలిపారు. పంటలకు 24 గంటల ఉచిత వి ద ్ య త ్ త న ం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేసీఆర్ కిట్‌తో పాటు రూ.13వేల చొప్పున అందజేస్తున్నామని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే జాన్సన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మీరు వేసే ప్రతి ఓటు జాన్సన్ నాయక్‌కు కాదని అది కేసీఆర్‌కి అని వెళ్తుందన్నారు. జాన్సన్‌నాయక్‌ను గెలిపించి కారులో హైదరాబాదుకు పంపిస్తే మండలంలో గురుకుల పాఠశాల, లక్ష్మీపూర్ ఎత్తిపోతలపథకాన్ని మంజూరుచేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ వెంకటేష్‌నేత, ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి, ఆదిలాబాద్ జడ్పీ ఛైర్మెన్ రాథోడ్ జనార్దన్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి, జన్నారం ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సేవ చేస్తా..కష్టాలు తీరుస్తా :

జాన్సన్‌నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి, ఖానాపూర్

ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు ఇక్కడకు వచ్చాను..నన్ను గెలిపిస్తే ప్రజల కష్టాలు తీర్చేందుకు అహర్నిశలు కృషిచేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. మంత్రి కేటీఆర్‌తో నాకు 30ఏండ్లుగా స్నేహం ఉందని గుర్తుచేశారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, 50 పడకల ఆసుపత్రి, కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు తదితర అన్నింటిని పరిష్కరించాలని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని తాటినగర్, మొగడ్దగడ్, గుండాయిపేట్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆదే వసంత్‌రావు ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. సిర్పూర్ అభ్యర్థి కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. పోడు పట్టాలు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాల నిధులను నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

అనారోగ్యంతో వార్డుమెంబర్ మృతి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

సిర్పూర్ మేజర్ గ్రామపంచాయతీ మూడో వార్డు సభ్యుడు మలకరి ప్రసాద్(40) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం కరోనా వైరస్ రావడంతో చికిత్స చేయించుకున్నప్పటికీ శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతుండేవాడు. శనివారం ఆరోగ్యం బాగాలేదని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి చికిత్స చేస్తుండగా బ్రెయిన్‌డెడ్ కావడంతో శుక్రవారం మృతిచెందాడు. అతని మృతదేహాన్ని పలువురు ప్రజా ప్రతినిధులు, మిత్రులు, అభిమానులు సందర్శించి పార్థీవ దేహానికి నివాళులర్పించారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమార్తె శ్రీనిధి ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది.

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పి సురేష్ కుమార్ అన్నారు. ఎన్నికల విధులు, విధి విధానాలపై పోలీసు అధికారులకు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని సూచించారు. పోలింగ్‌కి ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాతి రోజుతో పాటు ఎన్నికల ఫలితాలు వచ్చే రోజు వరకు పాటించాల్సిన విధులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలీస్ అధికారులు సంబంధిత స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, సమస్యాత్మక కేంద్రాలు, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లకు రక్షణ కల్పించడం, ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దిష్టమైన బందోబస్తు ముందుగానే ఏర్పాటు చేశామన్నారు. శాంతిభద్రతల సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే ఏ చిన్న విషయమైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర రావు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, డీసీఆర్‌బీ డీఎస్పీలు వెంకట రమణ, రమేశ్, ఎస్‌బీ, డీసీఆర్‌బీ సీఐలు రాణా ప్రతాప్, రమేశ్ పాల్గొన్నారు.

సిర్పూర్ గడ్డపై నీలి జెండా ఎగరాలి

నవతెలంగాణ-కౌటాల

సిర్పూర్ గడ్డపై నీలి జెండాను ఎగరవేయాలని బీఎస్పీ కార్యకర్తలు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలిసి ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఒక్కసారి అవకాశమిచ్చి చూడాలని, బీఎస్పీ మెనిఫెస్టోలోని పథకాలను వివరించారు.

రేపు ఎండీఎం జిల్లా జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం కాగజ్‌నగర్‌లోని విద్యాధరి స్కూల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నామని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల క్రిష్ణమాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ హాజరు కానున్నారని, జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కెరమెరి

కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డ అనార్‌పల్లి గ్రామ సీనియర్ నాయకుడు, సర్పంచ్ రాథోడ్ శేషారావు బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం కేటీఆర్ ఆయనకు గులాబి కండువ కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. స్థానికేతరులకు పార్టీ టికెట్ కేటాయించడంతో ఆ పార్టీని విడినట్టు శేషారావ్ తెలిపారు. మండలంతో పాటు గ్రామంలో పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ కార్యకర్తలను కలుపుకుంటు అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకే తొలి ప్రాధాన్యత

నవతెలంగాణ-బేల

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమలుకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన హస్తం శ్రేణులతో కలిసి మండలంలోని కొగ్దూర్, పాఠన్, మాంగ్రూడ్, కొబ్బాయి, ఉపాశనాల, శంకర్‌గుట్ట, దేవ్‌జీగూడ, పొనాల, వరూర్(బి), వరూర్(కే), జునోని, హస్నాపూర్, కరుని (కే) గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రోడ్‌షో ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారంలో దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీ హామీలపై అవగాహన కల్పిస్తూ వాటిని పక్కాగా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగు రామన్నకు తన స్వార్థం తప్పా ప్రజా సమస్యలు పట్టవని ఎద్దేవా చేశారు. డబ్బు సంచులతో రామన్న రాజకీయం చేయాలనుకుంటున్నాడని, కానీ ప్రజలు ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇటీవల ఏ గ్రామానికి వెళ్లినా ఆయనకు అడుగడుగునా నిరసన సెగలు తగులుతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. 15 ఏండ్లుగా ఆదిలాబాద్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చేసిందేమీలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాలెటింగ్ యూనిట్ల ర్యాండమైజేషన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి సప్లమెంటరీ బ్యాలెటింగ్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ ఆర్ఓ దాసరి వేణుతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి సప్లమెంటరీ బ్యాలటింగ్ యూనిట్ల రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో17 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, 305 పోలింగ్ కేంద్రాలకు 2వ బ్యాలెటింగ్ యూనిట్ అవసరం ఉన్నందున 20 శాతం అదనంతో 382 బ్యాలటింగ్ యూనిట్లను మొదటి సప్లిమెంటరీ బ్యాలెటింగ్ యూనిట్ల రాండమైజేషన్ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక రక్షణ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా రికార్డింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అనంతరం ఈవీఎం గోదాంలో భద్రపరిచిన బ్యాలెటింగ్ యూనిట్ల రాండమైజేషన్‌లో కేటాయించిన బ్యాలెట్ యూనిట్లను, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, పీటీజీ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు బ్యాటింగ్ యూనిట్లను తరలించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఖోడద్ గ్రామానికి చెందని సులిగెల గంగన్న ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన సంఘటనను బాధితున్ని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదవశత్తు జరిగినందున ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని ఓదార్చారు. పరామర్శించిన వారిలో గ్రామసర్పంచ్ ఆనంద్, ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, ఆ పార్టీ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, తోట వెంకటేష్, లక్ష్మారెడ్డి, జువాక నర్సింలు, గంగాధర్, రమాకాంత్, స్వామి, బాతూరి నర్సింలు, గ్రామస్తులు ఉన్నారు.

దొరల అహంకార పాలనకు చరమగీతం పాడాలి

- ఖానాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు

నవతెలంగాణ-సిరికొండ

దొరల అహంకార పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ముందుగా మండల కేంద్రానికి విచ్చేసిన ఆయనకు ఆదివాసులు ఘనస్వాగతం పలికారు. కుమురం భీమ్ చౌక్‌లో, గాంధీ చౌక్‌లో విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్‌షోలో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దని, అవి రెండూ ఒకటేనని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం మండలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. స్వాతంత్ర్యం ఏర్పడి ఇన్ని సంవత్సరాలు కావస్తున్న గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు ఇప్పటివరకు కనీసం రోడ్డు సౌకర్యాలు లేవని అన్నారు. విద్య, వైద్యంలో వెనుక బడి ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని అన్నారు. పేదింటి బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇమామ్, ఆదివాసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత్ రావ్, పాండు, పేందుర్ అనిల్ కుమార్, రాజారాం, రంజాన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న వెడ్మ బొజ్జు

వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నూతన జేఏసీ ఏర్పాటుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న అన్నారు. శుక్రవారం కైలాస్‌నగర్‌లోని నూతన అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మాదిగల విశ్వరూప మహాసభలో స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని, ఎస్సీ వర్గీకరణ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించడాన్ని తప్పుబట్టారు. పైగా వర్గీకరణ బాధ్యతను ప్రధానమంత్రి స్వయంగా చేపడతానని చెప్పడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఒక సామాజిక వర్గానికి అనుకూలంగా మాట్లాడి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జేఏసీని ఏర్పాటు చేసే ఉద్యేశంతో ఆదివారం 11 గంటలకు నూతన అంబేద్కర్ భవనంలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పూర్తిస్థాయిలో జేఏసీని ప్రకటించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, దుర్గే నారాయణ, శోభాతాయి తుల్జాపూరే, వరప్రసాద్, రమేష్, శ్రీనివాస్, కాంతారావు, సులోచన, శోభ, కమలాబాయి, జయశీల, చిలుక అరుణ్ పాల్గొన్నారు.



ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప

నవతెలంగాణ-దహెగాం

సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని ఒడ్డుగూడ, బ్రాహ్మణ్ చిచ్చాల, బామానగర్, చిన్నరాస్పెల్లి, అమర్‌గొండ, గెర్రె, గిరవెల్లి, ఖర్జీ, రాంపూర్, దిగిడ, రావులపల్లి, శంకరాపూరం, మొట్లగూడ, చంద్రపెల్లి, పీకలగుండం, కొంచవెల్లి, దహెగాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లకాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనన్నీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు, రవానా సౌకర్యం, సాగునీరు, తాగునీరు అందించామని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి ఖర్చుల కోసం కళ్యాణలక్ష్మి, రైతులకు రైతుబంధు, రైతుబీమా వంటివి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో సైతం బీఆర్ఎస్ పార్టీని బలపరిచి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిన పోడు భూములకు పట్టాలు అందజేస్తామని, లావుని పట్టాలను పట్టాలుగా మార్చి పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్నీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు, ఎంపీపీ కంబగోని సులోచన, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బండ కృష్ణమూర్తి, నాయకులు వీవీ ప్రసాద్, లక్ష్మణ్, మల్లేష్, నజీర్, శబ్బీర్, నగేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు



నవతెలంగాణ-సిరికొండ

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని మాజీ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోదుమల్లె, నారాయణ్‌పూర్, ఫకీర్‌పేట్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఆదివాసుల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే మళ్లీ ఇంకోసారి అధికారంలోకి రావాలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటన్న, ఇక్బాల్, చందు, లతీఫ్, కృష్ణ కుమార్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజశ్యామల యాగంలో ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ లోక కళ్యానార్థం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే జోగు రామన్న నివాసంలో శుక్రవారం రాజ శ్యామల, చండీ యాగాలను నిర్వహించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రతువు వేద పండితులు దూబే సాయికృష్ణ శర్మ తంత్రి, ఉప్పల సంతోష్, వైభవ్ శర్మల మంత్రోచ్చారణల నడుమ భక్తి ప్రపత్తుల నడుమ సాగింది. ఎమ్మెల్యే జోగు రామన్న సతీసమేతంగా హోమాది క్రతువులో పాల్గొని ప్రత్యేకపూజలు జరిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు కొనసాగాయి. ప్రత్యేక పూజలు, యాగం భక్తి శ్రద్ధల నడుమ సాగగా ఎమ్మెల్యే నివాస ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అదేవిధంగా రిమ్స్ ఆవరణలో గల మహా గణపతి దేవాలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని గోమాతలకు సపర్యలు చేశారు. ఈ మేరకు జోగు రామన్న మాట్లాడుతూ ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ యాగం జరుపుతున్నట్లు తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు హోమాది క్రతువులను భక్తి శ్రద్ధల నడుమ జరపనున్నట్లు తెలిపారు.పూజ అనంతరం వేద పండితుల ఆశీర్వాచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రతి ఒక్కరికి న్యాయం

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజేందర్



కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ, ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజేందర్

నవతెలంగాణ-తాంసి

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే రైతులకు ప్రతి ఒక్కరికి అభివృద్ధిలో న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కప్పర్ల, జామిడి, సవర్గాం, గొట్కూరి, పొన్నారి, గ్రామాల్లో మండల నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా రైతులు పండించిన పత్తికి ధర లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఎన్ని పరీక్షలు రాసిన పరీక్ష ప్రశ్నపత్రాలు లీకేజీ కారణంగా ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. గత ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. గతంలో ఇచ్చిన రైతుబంధు, మూడు ఎకరాల భూమి పథకంలో అవకతవకలు జరిగాయని అన్నారు. కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవాలని ఉద్యేశంతో మళ్లీ ప్రజలను, నిరుద్యోగులను, విద్యార్థులను, రైతులను మోసం చేయడానికి వస్తుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి, బోథ్ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, నాయకులు నారాయణ, రామన్న యాదవ్, వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి, రాకేష్ యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జోరుగా ఎమ్మెల్యే జోగు రామన్న ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జోగు రామన్న జోరుగా ప్రచారం చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ప్రజల జీవన స్థితిగతుల్లో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. రోడ్ షోలతో పాటు గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకు సాగారు. మండలంలోని లాండసాంగి, చించుఘాట్, జెండాగూడ, న్యూచించుఘాట్, చినచించుఘాట్, మాలెబోరిగాం, టెక్డిగూడ, కుమురం భీం కాలనీ, దర్మగూడ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ



గండ్రత్ రమేష్, వైస్ ఎంపీపీ జంగు పటేల్, మార్కెట్ చైర్మెన్ కుమ్ర రాజు, ఆత్మ చైర్మెన్ జిట్టా రమేష్, బొమ్మకంటి రమేష్, కనక రమణ, ఎంపీటీసీ జంగు బాపు, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

● ఎస్పీ డి. ఉదయ్ కుమార్‌రెడ్డి ● సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ డి. ఉదయ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఎటువంటి సంఘటనలు, అసాంఘిక చర్యలు చేపట్టకుండా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని బొక్కలగూడ, ఖానాపూర్, మహాలక్ష్మివాడ, మావల ప్రాంతాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఉమేందర్‌తో కలిసి పర్యటించారు. జిల్లాలో మొత్తం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక చర్యలను తీసుకున్నట్టు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించాలని తెలియజేశారు. సమస్యాత్మక ప్రాంతాలలో తరచూ గొడవలు సృష్టించే వారిని గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో బైండోవర్లు నిర్వహిస్తూ ఉండాలన్నారు. సంబంధిత సీఐ, సెక్టార్ ఎస్సై, డయల్-100 సిబ్బంది సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శించాలని అన్నారు. ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్, ఒకటో పట్టణ సీఐ సత్యనారాయణ, రెండో పట్టణ సీఐ అశోక్, మావల ఎస్సై విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐటీడీఏ పీఓ



నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉర్దూ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ పీఓ, బోథ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలకు పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఓటర్లకు తాగునీటి సౌకర్యం, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసే విధంగా చూడాలని అన్నారు. అనంతరం ఓటర్లకు స్లిప్పులను పంపిణీ చేశారు. ఆమె వెంట ఎంపీఓ అతుల్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విలాస్, పంచాయతీ కార్యదర్శి అరుణ్, బీఎల్ఓలు మౌనజ, రాణిలు ఉన్నారు.

ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్న బీఎల్ఓలు



నవతెలంగాణ-తాంసి

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలో బీఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఓటరు స్లిప్పులను రెవెన్యూ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు మాట్లాడుతూ మండల తహసీల్దార్ ఆదేశానుసారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటు కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ నెల 20 వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు భాగిర్త, విజయలక్ష్మి రెవెన్యూ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ రాఘువేంద్ర ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని సెక్టోరల్ అధికారి రాథోడ్ శ్రావణ్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మిలింద్ నగర్, భీమ్‌నగర్, బుద్ధ నగర్ వార్డుల్లోని ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 30న జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒక మంచి నాయకుణ్ణి ఎన్నుకొనే హక్కు మన విలువైన ఓటేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బీఎల్ఓలు నందా బాయి, సులోచన, సుశీల ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన ధనోర, ముత్నూర్ తదితర గ్రామాల్లో కేంద్ర పారా మిలటరీ బలగాలతో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వేల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలు నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, డబ్బుకు లోంగకుండ ప్రజాస్వామ్యం తమకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కవాతులో ఎస్సై సునీల్, సీఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ నిరుద్యోగ జేఏసీ ఏర్పాటు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణలో అవేవీ నెరవేరలేదని ఆరోపిస్తూ జిల్లా నిరుద్యోగ యువత నిరుద్యోగ జేఏసీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన జేఏసీ అధ్యక్షుడు ఆరె రాజు మాట్లాడుతూ 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మన పాలకుల అలసత్వం వలన నియామకాల విషయంలో మళ్లీ మోసం జరిగిందని అన్నారు. తెలంగాణ ట్యాగ్ లైన్‌తో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ నిరుద్యోగులను వంచించిందని గత ఏడాది 9 మార్చి 2022న సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 80వేల ఉద్యోగాలు నోటిఫికేషన్‌కే పరిమితమయ్యాయని ధ్వజమెత్తారు. నియామకాల విషయంలో ప్రభుత్వంపై పోరాడేందుకు నిరుద్యోగ జేఏసీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడిగా ఆరే రాజు,

ఉపాధ్యక్షుడిగా గౌడ సర్వేష్, సెక్రటరీగా రాకేష్, జనరల్ సెక్రటరీగా రవీందర్, సాయి, గజానంద్, రాకేష్, సంధ్య, శైలజలను కన్వీనర్‌లుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జేఏసీ తదుపరి కార్యాచరణను ఎ పార్టీకి మద్దతు ఇవ్వాలో అనే విషయాన్ని త్వరలో ప్రకటిస్తామని వివరించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ సభ్యులు, కుల సంఘాల వారు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. బోరిగాం గ్రామానికి చెందిన మున్నూరు కాపు, బెస్త సామాజికవర్గాలకు చెందిన 50 కుటుంబాలు, కుప్టి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, చించోలి(బి) గ్రామం నుంచి బీజేపీకి చెందిన 20 మంది యువకులు, సాయినగర్ తండ, బంజారా యూత్‌కు చెందిన 30 మంది బీజేపీ నుంచి, మండల కేంద్రానికి చెందిన భగత్ యూత్ సభ్యులు 30 మంది బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లా వెంకట్‌రామ్‌రెడ్డి, మాధవరావు, మానిక్ రెడ్డి, రాజ్ మహ్మద్, రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి వైఎస్సార్‌టీపీ మద్దతు

నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జుకి మా మద్దతు ఉంటుందని వైఎస్సార్‌టీపీ జిల్లా నాయకులు గంగాధర్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్‌టీపీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు తెలపాలని పేర్కొన్నట్లు ఆయన అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తమ సంపూర్ణమైన మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలింపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు భరత్, గోవింద్, పోసవ్వ, భీంరావు, ప్రకాష్, తమ్మశిల్ ఉన్నారు.

అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా

నవతెలంగాణ-సారంగాపూర్

అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవ్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మజీద్ వద్ద ముస్లింలను కలిసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ అవగాహన కల్పించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని మరింత అభివృద్ధి కోసం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి మరోసారి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మెన్ రాజ్ మహమ్మద్, నాయకులు హైమద్, శంకర్ దీలిప్‌లు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి అల్లూరి సంజీవరెడ్డి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని తంతోలి, అంకోలి, లోకారి, వాన్‌వాట్, లింగుగూడ, మామిడిగూడ, ధైగూడా, మొలాల్‌గుట్ట, ఖండాల, లోహర, దార్‌లొద్ది, ఆయా గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. మారుమూల ప్రాంతాలకు సైతం ఆనాడు సీఆర్‌ఆర్ చేసిన సేవలను వివరించారు. ఇందిరమ్మ ఇల్లు, పేదలకు ఇండ్ల స్థలాలతో పాటు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు రిమ్స్‌ని నెలకొల్పేందుకు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. సీఆర్‌ఆర్ ఆశయాల సాధనకోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C - 1
Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Intaerest Foundation & Ors. Vs. Union of India & Anr)

Name and address of candidate : VENKATESH DASARI
Name of political party : INDEPENDENT
Name of Election : Telangana State Legislative Assembly
*Name of Constituency : 001 SIRPUR

I VENKATESH DASARI (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1.	JFCM Sirpur	CC No. 657 / 2020	Pending	Likely to Spread infection

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & punishment imposed	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1	No	No	No

Sd/-
VENKATESH DASARI

ఆలుగామలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని ఆలుగామ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటి కార్డులను వివరిస్తు చేతి గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధిని వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, మహిళాలు, రైతులకు, ప్రతి యువకులకు సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా వివేక్ వెంకటస్వామిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ శుక్రవారం కాలనీల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. చేసిన అభివృద్ధి పనులు, కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ బాల్క సుమన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నార్నూర్

నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షీటీం హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, భాగ్యశ్రీలు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షిటీం ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవరచుకోవాలన్నారు. సమాజంలోని చెడును తొలగించడానికి కృషి చేయాలన్నారు. షీటీమ్ చేస్తున్న వివిధ సేవలను వివరించారు. అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహేందర్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే, వెంకటరమణ, నరేష్, లింగంపల్లి సుజాత, దోమకొండ సుజాత, జలంధర్, బి శివప్రసాద్, చాలూర్కర్ పుష్ప, వైష్ణవి ఉన్నారు.

గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-నార్నూర్

గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం కొనసాగుతుంది. ప్రచారంలో భాగంగా శుక్రవారం పార్టీ నాయకులు మండల కేంద్రంతో పాటు బాబేర్ఝరి, మాంజరి, చిత్తగూడ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో హామీలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు పార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఖాసిం, నాగోరావ్, దాదే అలీ, సుల్తాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, ఆలం ఖాన్, రాథోడ్ శివాజి ఉన్నారు.

మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశం

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంఈవో వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వారి తరగతులకు సంబంధించి అభ్యాసన సామర్థ్యాలను పెంచేల బోధించాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు రుచికరమైన మద్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నెన్నెల లచ్చయ్య, కాంప్లెక్స్ హెచ్ఎంలు రాథోడ్ రమేశ్, సాంబమూర్తి, సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాటలు సరికావు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడినవాన్ని పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ నాయకులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెనాక-కోరట ప్రాజెక్ట్ పనులు పూర్తి దశకు వచ్చాయన్న సీఎం వ్యాఖ్యలను ఖండించారు. 20 వేల ఎకరాలకు నీరు అందించే విషయంలో జోగు రామన్న బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొండూరి రవి, ముఖీమ్ ఉన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు



నవతెలంగాణ-దండేపల్లి

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. మండలంలోని తాళ్లపేట, నాగ సముద్రం, మాకులపేట్, అల్లిపూర్, కళపెల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరారు. గత పాలకులు దశాబ్దల పర్యాయాలు పాలించిన నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. తమకు అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ఉంటున్నామని, ప్రజల పూర్తి మద్దతు తమకి ఉందని వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ప్రజలతో సమావేశం ఏర్పాటు బీఆర్ఎస్ చేస్తున్న మోసాలను, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి, అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీష్, జాబు కాంతారావు, ఆకుల రాజేందర్ పాల్గొన్నారు.

సింగరేణి అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైంది

- గడ్డం బ్రదర్స్‌ను ఓడించాలి: విప్ బాల్క సుమన్
- కాసిపేట గనిపై టీబీజీకేఎస్ గేట్ మీటింగ్



నవతెలంగాణ-కాసిపేట

సింగరేణిని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం కాసిపేట గని ఆవరణలో టీబీజీకేఎస్ కార్యదర్శి వొడ్నాల రాజన్న అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే సింగరేణిలో అభివృద్ధి సాధ్యమైందని, తెలంగాణ రాకముందు సింగరేణి ఎలా ఉండేదో కార్మికులు ఆలోచించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కారుణ్య నియామకాలు చేపట్టి సింగరేణి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. భవిష్యత్తులో అత్యధికంగా కార్మికుల సంఖ్య పెంచాలని సీఎం కేసీఆర్ విజన్ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సింగరేణిని కేంద్రానికి 49 శాతం కాంగ్రెస్ హయాంలో అప్పగించారన్నారు. బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ డబ్బులతో రాజకీయం చేసే కాంగ్రెస్ గడ్డం బ్రదర్స్‌ను ప్రజలు ఓడించాలని కోరారు. సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికీ తెలుసునని, కార్మికులు అందరికీ వివరించాలన్నారు. సేవలను గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యాక్షుడు మేడిపల్లి సంపత్, అందుగుల శ్రీనివాస్, బడికల సంపత్, రాజశేఖర్, పవన్ రెడ్డి, ఫిట్ కార్యదర్శులు కారుకూరి తిరుపతి, బైరి శంకర్, వైస్ ఎంపీపీ విక్రం రావు, సర్పంచ్ ప్రమీల గౌడ్, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బన్న లక్ష్మణదాస్, కనుకుల తిరుపతి, జాడి శివ పాల్గొన్నారు.

పదేళ్లలో ఏ పేద కుటుంబానికీ న్యాయం జరగలేదు

- కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి



నవతెలంగాణ-కొటపల్లి

యువకుల ఆత్మబలిదానాలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పార్టీకి నష్టం కలిగిన తెలంగాణ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో సీఎం కేసీఆర్ ఏ పేద కుటుంబానికి కూడా న్యాయం చేయలేదని మాజీ ఎంపీ, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని కోటపల్లి, శట్‌పల్లి, శంకరపూర్, పంగిడి సోమరం, మల్లంపేట, నక్కలపల్లి, కొండం పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటి కార్డులతో బీఆర్ఎస్ మోసాలను తెలియజేశారు. ప్రజలకు కేసీఆర్ మాయమాటలు చెబుతు అధికారంలోకి వస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెప్పాలని కోరారు. తనపై నమ్మకంతో తన పార్టీలో చేరిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సారి తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడం ఖామని ధీమావ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో రూ.లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ జరిపి బాల్క సుమన్‌ను జైలుకు పంపే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రూ.5000 ఇచ్చి ఓటును కొంటామని బల్క సుమన్ అంటున్నాడని, ప్రజలు ఓటును అమ్ముకోవడానికి సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ నల్లాల ఓదెలు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, గొడిసెల బాపురెడ్డి, రావిల్ల రాధిక, దుర్గం నరేష్, పోటు రాంరెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మారపల్లి రాజయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని వార్డు నంబర్ 2లో అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామిని తరపున ప్రచారం నిర్వహించారు. పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ, అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వివేక్ వెంకటస్వామిని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సీనియర్ నాయకులు గోపతి రాజయ్య, అబ్దుల్ అజీజ్, పుల్లూరు కళ్యాణ్, ఆరెంద



సతీష్, గోడిసెల తిరుపతి, బొడ్డు వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువలో డీసీబీ బ్యాంకు

నవతెలంగాణ-చెన్నూర్

ప్రజలకు మరింత చేరువలో డీసీబీ బ్యాంక్ అందుబాటులో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ గంగాధర్ అన్నారు. శుక్రవారం స్థానిక సిరాజ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయబడిన బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవలు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని, దేశం ఆర్థికంగా నీలదొక్కుకుంటేనే, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. డీసీబీ బ్యాంక్ తెలంగాణ రిజినల్ హెడ్ అనిల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్‌లో అన్ని సర్వీసులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్లస్టర్ హెడ్ తాళ్లపల్లి రమేష్ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ గోపు విజేందర్ రెడ్డి, ఆపరేషన్ మేనేజర్ అగుర్ల తిరుపతి, అగ్రికల్చర్ లోన్స్ మేనేజర్ జిట్ట పవన్ కుమార్, సీనియర్ డాక్టర్ శంకర్, ప్రముఖ వ్యాపారావేత్త ఎండీ ఫయాజోద్దీన్, క్రాంప్టన్ మోటార్స్ ఏజెన్సీ యజమానులు నర్సాగౌడ్ పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-వేమనపల్లి

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం సీపీఐ ఇన్‌ఛార్జి రేగుంట చంద్రశేఖర్‌తో కలిసి మండలంలో పర్యటించారు. మండలంలోని కల్లంపల్లి నుండి ముల్కలపేట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వినోద్ మాట్లాడుతూ పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ హయాంలో మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి తేవాలన్నారు. సామాన్యులకు న్యాయం జరిగేలా పథకాలను రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రుద్రభట్ల స్వర్ణలత సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు సయ్యద్ షాబీర్ అలీ, నీల్వాయి, క్యాతనపల్లి సర్పంచులు గాలి మధు, ఆవులమరి దుర్గక్క పాల్గొన్నారు.

కొండాపూర్ యాపలో కుమురం భీం వర్ధంతి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కొండాపూర్ యాపలో శుక్రవారం కుమురం భీం 83వ వర్ధంతిని ఆదివాసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో డప్పుల్ల చప్పుల్ల మధ్య ర్యాలీగా వచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జల్, జంగల్, జమీన్ కోసం నిజం సర్కార్‌తో విరోచితంగా పోరాడి తన ప్రాణాలను అర్పించిన ఆదివాసీ ముద్దు బిడ్డ భీం అని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మడావి గంగారాం, పటేల్ మడావి రాము, రాయిసెంటర్ అధ్యక్షుడు మెస్రం మహదు, ఉపమేడి కుమురం జనార్ధన్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం జంగు, ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు మడావి వెంకటేశ్, తుడుం దెబ్బ అధ్యక్షుడు సంద్ర భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, ఉపాధ్యాక్షుడు పెంద్రం ప్రభాకర్, కోశాధికారి ఆత్రం సంజీవ్, ఉయిక మోతీరాం పాల్గొన్నారు.

ముస్లీం మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ముస్లీం మైనారిటీ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరీఫ్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనాల అనంతరం మసీదుల వద్ద ప్రచారం నిర్వహించారు. పార్టీ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని తెలియజేస్తూ ఈ సారి పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావును గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ హయంలోనే మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు, విద్య వైద్య రంగాల్లో అభివృద్ధి జరిగిందని ఆరీఫ్ తెలిపారు. పది సంవత్సరాలుగా మంచిర్యాల నియోజకవర్గంలో అధికారంలో లేకున్న స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావును ఆదరిస్తూ గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగిలి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, వార్డ్ అధ్యక్షులు సూరం చంద్రమౌళి, అమీర్, మూల కిషన్ గౌడ్, హాజి, మైనారిటీ నాయకులు సయ్యద్ హాఫీజ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-తాండూర్

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్సై బన్సీలాల్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్కెట్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో మహమ్మద్ తాజ్ అనుమానస్పదంగా తిరుగుతున్నాడు. పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పట్టుకొని తనిఖీ చేశారు. అతని వద్ద 140 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. నిందితున్ని విచారించగా కొంత కాలంగా బలార్ష నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నట్టు విచారణలో తెలిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గంజాయి సరఫరా చేసిన, సేవించిన వారిపై కేసులతో పాటు పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

దివాకరన్న భయపడకు నువ్వే గెలుస్తావ్..!

- మంచిర్యాల రోడ్ షోలో మంత్రి కేటీఆర్ • గులాబీ జెండాలతో నిండిపోయిన జిల్లా కేంద్రం



రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్

నవతెలంగాణ - హాజీపూర్, నస్పూర్

దివాకరన్న భయపడకు నువ్వే గెలుస్తున్నవు..మంచిర్యాల ప్రజలు నిన్నే గెలిపిస్తారు. అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు తరపున జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 2014కు ముందు తెలంగాణ ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉందని ప్రజలను అడిగారు. గతంలో ఏ పనికైనా రెండు వందల కిలోమీటర్లు దూరంలో ఉన్న ఆదిలాబాద్‌కు పోవాల్సి వచ్చేదని, కేసీఆర్ మంచిర్యాలను జిల్లా కేంద్రం చేసి కలెక్టర్ కార్యాలయం నిర్మించిన తరువాత కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు కూడా ఇక్కడే అందుబాటులోకి వచ్చారని తెలిపారు. సింగరేణి కార్మికుల పక్షాన నిలబడ్డది బీఆర్ఎస్ అని తెలిపారు. కార్మికులకు 32శాతం బోనస్ ఇచ్చామని, దసరా, దీపావళికి రూ.వెయ్యి కోట్ల బోనస్ కార్మికుల ఖాతాల్లో జమయ్యాయని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతులకు 24గంటల కరెంట్ ఇస్తుండటంతో పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. కావాలంటే కాంగ్రెసోళ్లు కరెంట్ తీగలు పట్టుకొని చూడండి షాక్ తగిలి చస్తారని పేర్కొన్నారు. స్కాములు కావాలో, స్కీములు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు జరగొచ్చు కానీ దివాకర్‌రావు నీతి నిజాయితీతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. మంచిర్యాలలో ఐటీ హబ్ కావాలంటే దివాకర్‌రావుకు ఓటు వేయాలని కోరారు.

రోడ్ షోకు భారీగా జనం

కేటీఆర్ రోడ్ షో నస్పూర్ కలెక్టర్ కార్యాలయం హెలీప్యాడ్ నుండి మొదలై ఓవర్ బ్రిడ్జి మీదుగా శ్రీనివాస్ టాకీస్, పోలీస్‌స్టేషన్ మీదుగా బెల్లంపల్లి చౌరస్తా వరకు సాగింది. చౌరస్తాలో కేటీఆర్‌కు పార్టీ శ్రేణులు, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, ఎమ్మెల్యే దివాకర్‌రావుతో కలిసి ఘనస్వాగతం పలికారు. రోడ్ షోలో కేటీఆర్‌కు అడుగడుగునా జననీరాజనం పలికారు. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మంచి చేసిన నాకే ఓటెయ్యాలి : ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలకు మంచి చేసిన తనకే ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు కోరారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఒక్క అవినీతి మరక లేకుండా నిజాయితీగా ఉన్నానన్నారు. రౌడీ, గూండాల చేతిలోకి నియోజకవర్గం పోవద్దన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు, 3600 మందికి ఇండ్ల పట్టాలు, రూ.164 కోట్లతో అంతర్గాం బ్రిడ్జి మంజూరు చేయించానని తెలిపారు. గోదావరి వరదలు రాకుండా కరకట్టలు నిర్మించాలని, ఐటీ హబ్ తీసుకురావాలని కేటీఆర్‌ను కోరారు. కేటీఆర్ స్పందిస్తూ దివాకర్‌రావును గెలిపిస్తే ఐటీ హబ్, కరకట్ట నిర్మాణాలు జరుగుతాయని పేర్కొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కవాతు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

శాంతి భద్రతల పరిరక్షణకే కవాతు నిర్వహిస్తున్నామని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పీచర, రాచాపూర్, వాడ్యాల్, మల్లాపూర్ గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ప్రజలల్లో భరోసాను కలగచేస్తూ, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోన్ సీఐ నవీన్ కుమార్, లక్ష్మణచాంద, సోన్, మామడ ఎస్సైలు శ్రీకాంత్, రవీందర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇస్త్రీ చేస్తూ.. ఓటేయమని అడుగుతూ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని, ఆదిలాబాద్ రూపురేఖలను మార్చే నాయకుడు కంది శ్రీనివాసరెడ్డికే తమ అమూల్యమైన ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కంది సాయిమౌనారెడ్డి అన్నారు. పట్టణంలోని తిర్పెల్లిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి హస్తం పార్టీ ఆరు గ్యారంటీ హామీల కరపత్రాలను పంచుతూ వాటిపై అవగాహన కల్పించారు. ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తూ ఉత్సాహపరిచారు. చేతి గుర్తుతోనే చేయూత అందుతుందని, అందరూ మరిచిపోకుండా నవంబర్ 30న హస్తం పార్టీకి ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముడుపు నళినిరెడ్డి, సుజాత్ అలీ, తుమ్మ మంజుల, లయ, నడిమెట్ల రమేష్, పూర్వ శంకర్, ఆరీసి, జుబేదా, లత, ప్రమీల, సాయికృష్ణ, జావేద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సమగ్ర సమాచారాన్ని సేకరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-నిర్మల్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఛాంబర్‌లో ఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి 006-ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలో గుర్తించబడిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో మొత్తం 305 పోలింగ్ కేంద్రాల్లో, 48 లొకేషన్‌లలో 61 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసి, నగదు, మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. రోజువారీ కార్యకలాపాలపై తీసుకున్న చర్యలు, కేసుల నమోదు ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరగడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఖానాపూర్ రిటర్నింగ్ అధికారి జివాకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

బీఆర్ఎస్‌లోకి ఉట్నూర్ జెడ్పీటీసీ

నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ శుక్రవారం జన్నారంలో జరిగిన సభకు హాజరయ్యారు. కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉట్నూర్ జెడ్పీటీసీ రాథోడ్ చారులత పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చారులత విలేకరులతో ఫోన్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇదు సంవత్సరాలు పార్టీకి ఎంతో సేవ చేసినప్పటికీ పార్టీ గుర్తించలేదన్నారు. పార్టీలో గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరినట్టు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.

ఈవీఎంల గదులను పరిశీలించిన అబ్జర్వర్లు



నవతెలంగాణ-ముథోల్

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భద్రపరిచిన ఈవీఎంల గదుల వద్ద ఏర్పాటు చేసిన భద్రత పటిష్టతను శుక్రవారం జనరల్ అబ్జర్వర్ రవీరంజన్ కుమార్, విక్రం, వ్యయ పరిశీలకులు శ్రేయస్, పోలిస్ అబ్జర్వర్ లక్ష్మణ్ నింబర్గ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వివరాలను రిటర్నింగ్ అధికారి కోమల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఎన్ఎన్ఎస్ వాలంటీర్లకు పత్రాలు అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కళాశాల విద్య కమిషనర్, పాఠశాల విద్య కమిషనర్ సంయుక్తంగా చేపట్టిన సాంఘిక ఉద్యమంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా పిల్లల కోసం తొలిమెట్టు అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సామాజిక బాధ్యతగా ప్రతి శనివారం తమ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో వెనకబడిన విద్యార్థులకు విద్యా బోధన చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. తమ కళాశాల నుండి 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రిజిస్టర్ కాగా 106 గురికి పాఠశాలలు కేటాయించబడ్డాయని తెలిపారు. వారికి శుక్రవారం కళాశాలలో అనుమతి పత్రాలను ప్రిన్సిపాల్ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్స్ టి.స్వప్న, మహమ్మద్ యాకూబ్ అలీ, అధ్యాపకులు నందిని, గోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో....

తొలిమెట్టు పిల్లల కోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఆర్డర్ కాపీలను అందజేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.అచ్చి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రతి శనివారం తమ దగ్గరలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో బోధించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమీక్ కోఆర్డినేటర్ రఘునాథ్, డాక్టర్ నర్సింగరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. దయాకర్, ఎండీ. అశ్రఫ్ అలీ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్

వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మిర్ధ సాయన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నిర్మల్ దేవేందర్‌రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి శుక్రవారం నిర్మల్‌లోని ఆస్పత్రికి వెళ్లి సాయన్నను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని సాయన్నకు మెరుగైన వైద్యం అందించాలని డా.దేవేందర్‌రెడ్డికి సూచించారు. మురళీధర్‌రెడ్డి వెంట ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, మాజీ అడెల్లి పోచమ్మ చైర్మెన్లు శ్రీనివాస్‌రెడ్డి, మాధవ్‌రావు, మాజీ ఎఎంసీ చైర్మెన్ రాజ్ మహమ్మద్, నాయకులు లింగారెడ్డి, శ్యామ్‌రెడ్డి, నవనీత్ రెడ్డి పాల్గొన్నారు.

హిందీ భాషాభివృద్ధికి పండితులు కృషి చేయాలి

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

జాతీయ భాష హిందీ సేవకై శక్తి వంచన లేకుండా హిందీ ఉపాధ్యాయులంతా కృషి చేయాలని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. శుక్రవారం హిందీ పాఠశాల సముదాయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హిందీ పండితులంతా కలిసి హిందీ భాషా దినోత్సవం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు.